REGD. NO. 40 A. విడిప్రతి 12 నయాపైసలు 27-9-57 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 29 : మేనేజింగు ఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 39

# 10 వేలు ఆదాయమిచ్చే భూమి గరిష్ఠపరిమితి?

## మంత్రివర్గ సన్నిహితులద్వారా యిప్పటికి తెలుస్తున్న సమాచారం

సమాజ నిర్మాణం శమలక్ష్యమని ప్రభుత్వం ప్రకటించుకుంటూ తెలిపి, భూమి హీనుల్లో పంపిణీకి చెప్పుకోతగినంత భూమి మిగలక పోవచ్చును. ఇప్పటికి, మంత్రివర్గానికి సన్నిహితంగా ఉన్న వర్గాలద్వారా తెలుస్తున్న సమాచారంబట్టి సంవత్సరానికి మొత్తం రూ. 10,400 ఆదాయం వచ్చే భూకమతాన్ని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించ వచ్చునని తెలుస్తున్నది. ఈ గరిష్ఠ పరిమితులు, తోటలకు, వనాలకు వర్తించవని ప్లానింగు కమీషన్ వారే నిశ్చయించారు. కాని భూసంస్కరణలు తోటలకు వర్తించకపోతే, ఆహారాన్ని, ఇతర జీవితావసర వస్తువులను పండించే రైతులపట్ల విచక్షణ చూపడమే అవుతుంది.

### బస్సుల జాతీయకరణకు కార్యక్రమం నిర్ణయించి ప్రకటించమని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి సూచన

## హైదరాబాదు చర్చలు. నిర్ణయాలు

ఎంతో కాలంనుంచి ఎదురు చూస్తున్న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం, శాసన సభ కాంగ్రెసు పార్టీ కార్యవర్గముల సంయుక్త సమావేశం గతవారం ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో మొత్తం మంత్రులతో సహా, 52 మంది పాల్గొన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయమున్న గాంధీ భవనంలో సమావేశం సాఫీగా జరిగిపోవడానికి తగిన వాతావరణంబహుశా లేకపోయిందేమో, రెండో నాటి సమావేశం, గండిపేట జలాశయంవద్ద నగరానికి 28 మైళ్ల దూరంలో, జలాశయం నుంచివచ్చే చల్లని పవన వీచికల మధ్య జరిగింది.

రెండు ముఖ్య సమస్యలపై ఈ సమావేశం నిర్దిష్టమైన నిర్ణయాలను తీసుకున్నది. ఇందులో ఒకటి భూసంస్కరణల గూర్చినది. రెండవది, బస్సు రవాణా జాతీయకరణ గురించినది. ఈ రెండు సమస్యలపైన తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. చివరకి భవిష్యత్ కమతాలకేగాక, ప్రస్తుత కమతాలకు కూడా గరిష్ఠ పరిమితులను నిర్ణయించాలన్న అభిప్రాయాన్ని సమావేశం వెలిబుచ్చింది. నిజానికి ఈ కార్యవర్గముల సభ్యులు తాము కాంగ్రెసు వాదులమే ననుకుంటే, మరోవిధంగా తీర్మానించడానికి, ముఖ్యంగా, ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయం తర్వాత, మరో అభిప్రాయాన్ని ప్రకటించడానికి వీలులేదు. అయితే ప్రభుత్వం ఇప్పటి కమతాలకు పరిమితులను నిశ్చయించినా, ముందు ముందు సేకరించబోయే కమతాలపై నిర్బంధాలు పెట్టినా, ఈ కమతాల పరిమాణం ఎంత వుంటుందన్నది ముఖ్యంగా గమనించవలసిన సమస్య. ఎందుకంటే, ఒకరకంగా, ఏదో రూపంలో భూసంస్కరణలు తప్పవని రూఢి అయిన తరువాత, ప్రస్తుత కమతాల పంపిణీ జరిగిపోతూనే వుంది. మరొక అడ్డు నెప్పు వస్తేతప్ప మరెవరూ దీన్ని నిరోధించలేరు. పై — ఆస్తి పంపకం, వారసత్వం గ్యాంగ్‌గానో లభించిన హక్కులకు భంగం కలిగించినట్లుగా, ఆస్తి సెప్పు ద్వారాకూడా అరికట్టడం దుస్సాధ్యం కావచ్చును. కాబట్టి, సామ్యవాద

## కావలి-కనుపూరు కాలువలు

### పని ప్రారంభించడానికి ప్రభుత్వ ఆలోచన

మన పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు యిటీవల ఢిల్లీలో నీటి వనరులశాఖ వుపమంత్రి శ్రీ హాథీగారిని కలుసుకొని సోమశిల, కావలి-కనుపూరు కాల్వల విషయం ప్రస్తావించగా, ప్రస్తుతానికి చిన్న స్కీములు కాబట్టి కావలి-కనుపూరు కాల్వల నిర్మాణం ప్రారంభించుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారట. అంటే సోమశిల యిప్పుడు లేదన్నమాట! కావలి-కనుపూరు కాల్వలకు అన్ని సిద్ధంగా వున్నవని, యంత్రసామగ్రిగూడా రాళ్ళపాడుది వున్నదని, కావున వీటిపని త్వరలో ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

## హైదరాబాదు లేఖ

*** మా విలేకరి ***

కృష్ణజిల్లాలో, ప్రైవేటు బస్సు ఆపరేటర్లకు లైసెన్సులు రద్దుచేసి, వచ్చే ఏప్రెలు నుంచి ప్రభుత్వం ఆర్. టి. డి. బస్సులను నడిపించాలని మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని కూడా కార్యవర్గముల సంయుక్త సమావేశం ధృవపరచింది. అంతేకాని ఇతర జిల్లాలలోకి కూడా వీలయినంత త్వరగా ఈ రవాణా జాతీయకరణను ప్రవేశపెట్టమని కాని, పెడితే ఎప్పుడు, ఎట్లా పెట్టాలని కాని

—కొరవ 7 వ పేజీలో


ముత్యమువంటి ముఖవర్చస్సు!
1
ఆక్స్‌ఫోర్డ్
జపాన్
పెరల్ క్రేప్
2
శెట్టి
హామిల్టన్
టెస్కో క్రేప్
3
అసాహి
బొంబర్గ్
చార్మింగ్ క్రేప్
రాయవరపు శంకరయ్యా అండ్ సన్సు
EXPERTS IN SILKS
ట్రంకురోడ్డు (TEL : 138) నెల్లూరు
Rates are Fixed Please.

# నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్

## ఆదిమవాసుల యోగక్షేమాలవిచారణ: నెల్లూరు కోవూరు తా॥లలో పర్యటన

### అజ్ఞానాన్ని పారద్రోలితే ఆదిమజాతులవారు తక్కినవారిని మించిపోగలరని శ్రీ ఢేబర్

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. యన్. ఢేబర్ గారు, యీ నెల 25 తేది, ఆదిమవాసుల యోగక్షేమాలరయు నిమిత్తం నెల్లూరు, కోవూరు తాలూకాలలో పర్యటించారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారధ్వర్యమున ఏర్పాటైన ఢేబర్ కార్యక్రమం జయప్రదంగా జరిగింది. నెల్లూరులో ఎద్దులరేవు యానాదిసంఘం, తక్కరుబాబా వసతిగృహం, నారాయణరెడ్డిపేట యానాది సంఘము, దామరమడుగు యానాదిసంఘము, సిద్ధీపురంకాలనీ, కలిగిరి రిజర్వాయరు, కోవూరు యానాదిసంఘం, కొడవలూరు యానాదిసంఘములను సందర్శించారు. విడవలూరు యానాదిసంఘాన్ని సందర్శించుటకు వెళ్ళరు కాని, మార్గం బురదమయంగా వున్నందున యానాది సంఘమును సందర్శించలేక పోయారు. అనికేపల్లి గ్రామంలో తక్కరుబాబా గ్రామమునకు ప్రారంభోత్సవం చేశారు. అదే గ్రామంలో ప్రభుత్వం క్రొత్తగా నెలకొల్పిన గాంధీగ్రామాని (విముక్తజాతుల కాలనీ) కి శంఖుస్థాపన చేశారు. బుచ్చిరెడ్డిపాళెం రహదారీ బంగళావద్ద బహిరంగసభలోను, రాత్రి నెల్లూరు పురమందిరంలో మరొక బహిరంగసభలోను వుపన్యసించారు. ఆంధ్రప్రదేశ్ ఆదిమజాతుల సేవాసంఘ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ప్రతిచోట శ్రీ ఢేబర్ గారికి విజ్ఞప్తులు సమర్పించబడినవి.

శ్రీ ఢేబర్ పర్యటన కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య; ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు; ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీ ఏ. బలరామరెడ్డి (చిత్తూరు), శ్రీ హెడా (హైదరాబాదు) గార్లు; శాసన

రాఘవయ్య, మంత్రి డి. సంజీవయ్య, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు, వుపాధ్యక్షులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ మహబూబ్ ఆలీఖాన్, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగార్లు, శాసనసభ్యులు శ్రీ వంగల్లు కోదండ రామిరెడ్డి, శ్రీ యస్. వెంకురామానాయుడు, శ్రీ ఆల్లం కృష్ణయ్య, షేక్ మౌలానాసాహెబ్, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మన్నెపల్లి హనుమంతరావు, పుర ప్రముఖులు, స్థానిక కాంగ్రెసువాదులు, విద్యార్థి కాంగ్రెస్ కార్యకర్తలు - అనేకులు ఘనస్వాగతమిచ్చి, ఢేబర్ గారిని పుష్ప



నారాయణరెడ్డిపేట కాలనీ

నారాయణరెడ్డిపేట యానాది సంఘంలో ప్రవేశించి అక్కడి చెల్లా యానాదుల పరిస్థితులను విచారించారు. ఒక ముసలి యానాదిని

## యానాదికాలనీ ప్రారంభం: గాంధీగ్రామానికి శంఖుస్థాపన

మాలలతో సిత్కరించారు. శ్రీ ఢేబర్ గారు, వారి పరివారం మున్సిపల్ రహదారి బంగళాలో విడిదిచేశారు.

### ఎద్దులరేవు యానాది సంఘము

25 తేది వుదయం 7.30 గం॥కు మొట్టమొదట కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ ఎద్దులరేవు యానాది సంఘాన్ని సందర్శించారు. అక్కడ ఒక యానాది గుడిసెలో ప్రవేశించి వారి జీవనపరిస్థితులను గురించి విచారించారు. అక్కడి యానాదులు, తమకు మంచి నీటి వసతి కావాలని, వీధి దీపాలు లేవని, తమ కాలనీ ప్రక్క గ్రాండ్ ట్రంకురోడ్డు వేయబోతున్నందున తమను అక్కడనుండి వెళ్ళగొడతారని భయంవుందని మొరపెట్టుకున్నారు. చుట్టు అంటుతున్న చిత్యాభూములతో బాధపడుతున్నామనికూడ చెప్పుకున్నారు. శ్రీ ఢేబర్ గారు వారిని అక్కడనుండి తొలగించకుండా

పిలిచి, విచారించగా, తను ఈ వృద్ధాప్యంలో తినడానికి తిండి కోసంగా లేదని చెప్పాడు. ఆ మాటకు శ్రీ ఢేబర్ చాల విచారపడ్డారు.

మన జీవితాలు వృధాకాలబడినవనీ, కనీసం మన బిడ్డల జీవితాలైనా వృధాకాకుండా చూడు కోవాలన్నారు.

• • •

సిద్ధీపురం వెళ్ళుతూ దారిలో, ప్రేమ సమాజం కేస్ట్రు కాలనీని సందర్శించారు. పోతిరెడ్డిపాళెం యానాది సంఘమును, దామరమడుగు యానాది సంఘము సందర్శించి, అక్కడి యానాదుల పరిస్థితులు విచారించి తెలుసుకున్నారు.

### సిద్ధీపురం కాలనీ

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ గారు సిద్ధీపురం కాలనీ ప్రవేశించగానే, కాలనీ వాసులు మంగళ వాద్యాలతో, వుత్సవంతో కాలనీలోనికి గొంపోయారు. ఢేబర్ గారికి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు స్వాగతమిచ్చారు. శ్రీ ఢేబర్ అక్కడ రామమందిరమును, రంగనాథుల అల్లికేంద్రాన్ని, అంబర్ చరఖాలతో నూలు వడకుటను చూచారు.

అక్కడ కాలనీ స్థిరనివాసుల నుద్దేశించి మాట్లాడుతూ శ్రీ ఢేబర్ గారు, కాలనీ వాసులు తమ పురాతన అస్థిర నివాస జీవన విధానమును పరిత్యజించి, స్థిరవాస మేర్పరచుకొని, భూమి పుట్రా సాగుచేసుకొని సంతృప్తికరంగా జీవయాత్ర సాగిస్తున్నందుకు హర్షామోదములను ప్రకటించారు. యింకా తమవలెనే బాధపడుతున్న తోడి ఆదివాసులను విస్మరించవద్దనీ,

—కొరవ 9 వ పేజీలో

## అనికేపల్లిలో విముక్తజాతుల వుద్ధరణకు ప్రభుత్వపథకం

సభ్యులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవాసంఘాధ్యక్షులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, రాష్ట్ర సంక్షేమశాఖాధికారి శ్రీ యాగంటి ప్రభృతులు పాల్గొన్నారు.

### శ్రీ ఢేబర్ రాక

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ గారు మద్రాసునుండి కలకత్తా మెయిల్ లో 24 తేది రాత్రి నెల్లూరు విచ్చేసినప్పుడు, స్టేషను వద్ద వారికి అఖండస్వాగతం ఇవ్వబడింది. జిల్లా కాంగ్రెసు నాయకులు బొమ్మారెడ్డిగారు శ్రీ ఢేబర్ వెంట వచ్చారు. స్టేషను వద్ద శ్రీ ఢేబర్ గారికి శ్రీ వెన్నెలకంటి

చూస్తామన్నారు. చౌకబియ్యం అంగడి పెట్టేటట్లు చూస్తామన్నారు. పందులు, కోళ్లు పెంచుకోనమని సలహా యిచ్చారు.

### తక్కరుబాబా హాస్టలు

తర్వాత తక్కరుబాబా హాస్టలును సందర్శించి, భోజనశాలను, వంటశాలను తిలకించారు. విద్యార్థులకు ఏయేమి వంటకాలను యిస్తున్నారని ప్రశ్నించారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారు హాస్టలు చరిత్రను శ్రీ ఢేబరుకు సంక్షిప్తంగా వివరించారు. హాస్టలు నిర్వాహకులు మన్నెపల్లి హనుమంతరావుగారు ఢేబరుకు స్వాగతం చెప్పారు.


# పట్నం పట్టాభిరామరెడ్డి అండ్ సన్

టింబరు అండ్ కంట్రీవుడ్ ట్రేడర్సు

కాంట్రాక్టర్సు అండ్ ఫర్నిచరు డీలర్సు

శ్రీ

వినాయక

'సా' మిల్లు

ట్రంకురోడ్డు,

నెల్లూరు

*



మావద్ద మీకు కావలసిన కొయ - నాటుకొయ్య మా సొంత "సా" మిల్లులలో కోసిన పలురకముల సైజులు సరసముగా విక్రయించబడును.

మీకు కావలసిన కాటుక ఎండిన వంట చెఱకు - రంగనాయకుల పేట ఆరోగ్యంలో (పోస్టాఫీసు ఎదురుగా) తక్కువరేట్లకు అమ్మబడును.

వేప - నేరేడు - గంగిరేగి - మామిడి - సీమచింత - దిరిశన - చింత మొదలగు చెట్లు అమ్మదలచినవారు మాకు తెలిపిన కొనుటకు సిద్ధముగ యున్నాము.

# నెల్లూరు వార్తలు

విమర్శకుడు

## కాంగ్రెస్ అధ్యక్షుడు

## శ్రీ వాకాటి వీరారెడ్డిగారి అస్వస్థత

## అధికార వర్గం

## కావలి యువజనోత్సవాలు

## విశాలాంధ్రలో విమర్శ

## ప్రమాదకర వ్యక్తులకు శిక్ష

## వి. ఆర్. కాలేజి కమిటీ

## పంచాయితీ అధ్యక్షుల సంఘం నివేదిక



బ్రహ్మదేవంవద్ద తోటలో నిర్మించబడిన ఆత్మకూరు మోహనమ్మ సమాధి



16 తేది మోహనమ్మ వర్ధంతి సందర్భంలో సమాధివద్ద పేదలకు అన్నదానం జరిగింది.

## వి. ఐ. సి. సి. ఉద్యోగి చెల్లప్పకాపల్లె రాక

## మంత్రి సంజీవయ్య, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొంటారు.

2-10-57

గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్ లో గూడూరు విచ్చేయుదురు.

సాయంత్రం ... గాంధీ శిలా విగ్రహమును ప్రతిష్ఠాపన చేయుదురు.

3-10-57

... గ్రామంలో ... ప్రారంభోత్సవం గావింతురు.

మధ్యాహ్నం గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్ లో హైదరాబాదుకు తిరిగి వెళ్ళుదురు.

## నరసింహులకొండ విద్యుచ్ఛక్తి

## చల్లకాల్వలో విద్యార్థి మరణం

## కోర్టుకేసులు

## బజారు ధరలు

| | | |
|---|---|---|
| [illegible] | పుట్టి 1 కి | 310.0.0 |
| ఎ. డి. 24 | ,, | 315.0.0 |
| [illegible] | ,, | 250.0.0 |
| [illegible] | ,, | 210.0.0 |
| [illegible] | ,, | 250.0.0 |
| [illegible] | ,, | 300.0.0 |
| [illegible] | ,, | 300.0.0 |
| [illegible] | 100 [illegible] | 13.0.0 |
| [illegible] | ,, | 15.0.0 |

| | | |
|---|---|---|
| [illegible] | రూ 1.కి | 36.0.0 |
| [illegible] | ,, | 16.10.0 |
| [illegible] | ,, | 18.0.0 |
| [illegible] | ,, | 18.0.0 |

## నీటిమట్టం

(27-9-57 న ... నీటిమట్టముల వివరం.)

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్టక్రింద | 3. 4 అం. |
| సంగం ఆనకట్టమీద | 0. 6 అం. |
| నెల్లూరు చెరువు | 13. 4 అం. |
| [illegible] | 19. 0 అం. |
| [illegible] ,, | 6. 3 అం. |

## హైదరాబాదు లేఖ

(హైదరాబాదు లేఖకుడు)


(24-9-57)





నైసుబాయిసబ్బు

లైన్‌బ్రైట్‌సబ్బు




నకలు మార్కు చూచి మోసపోకుడు

లంగర్ మార్కు

చుట్టలు

నాణ్యమైన పొగాకుతో తయారైనవి.

నశ్యము

అంగర్ చుట్టల ఫ్యాక్టరీ — లంగర్ నశ్యము ఫ్యాక్టరీ

రంగనాయకులపేట ::: నెల్లూరు

రైతులందరకు దశరాకు మా శుభకాంక్షలు

మావద్ద ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

ఫెర్గూసన్ 35 ట్రాక్టర్లు

ఎల్లప్పుడు దొరకును.

ఎం. జి. బ్రదర్స్

సుబేదారుపేట :: నెల్లూరు

# భూకమతాల సమాచార సేకరణకు ఆర్డినెన్సు

ఇరవై ఎకరాలకు మించి భూవసతిగల రైతులు తమ హక్కు-భుక్తాలలో ఉన్న కమతాల వివరాలను విధిగా ప్రభుత్వానికి తెలపాలని ఆదేశిస్తూ, ఆంధ్రప్రదేశ్ గవర్నరు 21-9-57 తేది ఒక ఆర్డినెన్సును జారీచేశారు. ఆంధ్రలో భూసంస్కరణలు అంటే భూకమతాలకు గరిష్ఠపరిమితులు నిర్ణయించడం కోసం ప్రాథమిక చర్యగా ఈ ఆర్డినెన్సు వుంటుంది. దీని బట్టి నెలాఖరుకల్లా, కమతాల వివరాలు సేకరించడం పూర్తయితే, కనీసపు కమతం, కుటుంబకమతం ఎంత నిర్ణయించగలిగేది, గరిష్ఠ పరిమితి ఎంత పెట్టేది తెలుస్తుందంటున్నారు.

ఈ ఆర్డినెన్సు ప్రకారం, 20 ఎకరాలకుమించి వ్యవసాయ యోగ్యమైన భూమివున్న ప్రతి రైతు 21-9-57 తేది నాటికి తనకెంత భూమి వున్నదీ, 21-9-57 తేది నుండి మూడు నెలలలోగా, తనకు భూమివున్న ప్రాంతానికి చెందిన తాసిల్దారుకు తప్పక తెలియజేయాలి. ఈ వివరాలలో మాగాణి, మెట్ట, పచ్చికబీళ్ళు అన్నీ చేరుతాయి. తనకు ఎక్కడ భూమివున్నా అంతా కలిపి తెల్పవలసి వుంటుంది.

30 రోజులలోగా కమతాల వివరాలను తెలియజేయమని, రివిన్యూ డివిజనల్ ఆఫీసరు కాని, ప్రభుత్వాధికారం పొందిన మరే అధికారి కాని, ఆయా రైతులకు నోటీసు యివ్వవచ్చు. అలాంటప్పుడు అట్టి రైతులు, తప్పక వారు కోరిన సమాచారం అందజేయాలి.

అలా తెలుపకపోయినా, లేదా బుద్ధిపూర్వకంగా తప్పుడుసమాచారం అందజేసినా రు. 500/-ల జరిమానా విధించబడుతుంది. తరువాతకూడ ఆదేవిధంగా ప్రవర్తించినట్లయితే రోజుకు రు. 100/-లు అదనంగా జరిమానా పడుతుంది. అబద్ధపు సమాచారం సమగ్రంగా తెలిపే పర్యంతం నేరంచేస్తున్నట్లుగానే పరిగణింప బడుతుంది.

కమతాల వివరాలను అందజేసి, తర్వాత వివరాలను అందజేసినట్లుగా ప్రతిరైతు తాసిల్దారునుండి రశీదు పొందవచ్చు.

దేవాదాయ, ధర్మాదాయ భూములైతే, వాటి ధర్మకర్తలు, కమతాల వివరాలను తెలియజేయవలసి వుంటుంది.

ఈ ఆర్డినెన్సు ఆంధ్రజిల్లాలకు మాత్రమే వర్తిస్తుంది.

---

## నెల్లూరులో ధేబర్

( 4 వ పేజీ తరువాయి )

కాకపోతే దేశభవితవ్యం ఏమికానుంది? వీటిని గురించి మనం లోతుగా ఆలోచించాలి. నిరంతరం భారతదేశంపై పాకిస్తాన్ జీహాద్ నినాదాలు చేస్తున్నది. మనదేశంపై దురాక్రమణ ప్రయత్నాలను ఎదుర్కొనడానికి, మన సైనికులు సిద్ధంగావున్నారు. అట్లనే మనం కూడ సైనికులవలెనే, మనపొలాల్లో అధికాహారోత్పత్తికోసం యుద్ధం సాగించాలి; నిరుద్యోగాన్ని పారద్రోలుదాం. దక్షిణాది రాష్ట్రాలలో హిందీ వుద్యమము, [illegible] జిల్లాలో కులవిద్వేష సమస్యలు తలయెత్తుతున్నాయి. ఆంధ్రలో అలాంటివి [illegible] కాని జరగవని చెప్పడానికి వీల్లేదు. ఆంధ్రులు ఎంత మంచివారో అంత ఆవేశపరులు. ఎల్లకాలం ఆవేశపరులుగా వుంటే ప్రమాదం. కులాలనుబట్టి మన వ్యవహారాలు జరగాలా? లేక జాతీయతా భావంతో దేశం పురోగమించాలా? అనే విషయం ప్రజలు నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైంది. నెల్లూరు ఎవరిది? మా అందరిదీ కాని ఏ ప్రత్యేక కులం వారిది కాదుగదా! కులాలు, మతాలు అనే సంకుచిత ఆలోచనలుమాని, అజ్ఞానంపైన, దారిద్ర్యంమీద పోరాటం, యుద్ధం సాగించాలి. కాంగ్రెసు విజయమో, వీరస్వర్గమో? అని పోరాడిన సంస్థ. దేశ పురోభివృద్ధికి జాతీయైక్యతకోసం మళ్ళీ పోరాటానికి కాంగ్రెసు సంసిద్ధంగా వుంది" అన్నారు.

నగలమీద వ్యామోహం మానాలనీ, పొదుపు చేర్చుకొని పరిశ్రమల స్థాపనకు సాయపడమని కోరారు. సంకుచిత రాష్ట్రీయతత్వం మానుకోవాలని ఆంధ్రులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ఏ. సి. సుబ్బారెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

### బుచ్చి బహిరంగసభ

25 తేది వుదయం బుచ్చిరెడ్డిపాలెం రహదారి బంగళావద్ద బహిరంగసభలో, శ్రీ ధేబర్ వుపన్యసించారు. శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు, శ్రీ ధేబర్ ప్రభృతులకు ఘనస్వాగతమిచ్చారు. కాంగ్రెసు అధ్యక్షునకు కోదండరామస్వామి దేవాలయం తదితర సమస్యలపై విజ్ఞప్తులు సమర్పించ బడినవి.

శ్రీ ధేబర్ వుపన్యసిస్తూ, దీన జనులతో నిత్యసంబంధం పెట్టుకోవాలను కుంటున్నాననీ, విముక్త జాతులు, హరిజనులు, వ్యవసాయకూలీలు, కౌలుదార్లు, అందరికి సమస్యలున్నవనీ, వారి వారి సమస్యల పరిష్కారానికి కృషి ప్రారంభించవలసి వుందన్నారు. మన కున్న భూమిని పంచితే తలకు ఎకరాకూడ రాదనీ, భూమి పంపకంవల్లనే సమస్యలన్నీ పరిష్కారం కావన్నారు. వచ్చే 15 ఏండ్లలో ప్రతి భారతీయునికి కనీసం తిండివసతి కల్పించడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. పతిత జనోద్ధరణకోసం సంస్కరణలు తలపెట్టినప్పుడు, ధనవంతులకు కొంత అసౌకర్యం కలగవచ్చుననీ, వారు దానిని సంతోషంతో, సుహృద్భావంతో స్వీకరించవలసినదిగా విజ్ఞప్తిచేశారు. ఆంధ్రలో వెట్టివారిని అధికారులుదూరంగా వుంచుతున్నందుకు తీవ్రంగా విమర్శించారు. వారట్లాచేయుటం, భారత రాజ్యాంగాన్ని ధిక్కరించడమే కాగలదన్నారు.

మేనకూరు గోపాలకృష్ణారెడ్డి వందన సమర్పణంతో సభ ముగిసింది.

25 తేది రాత్రి కలకత్తా మెయిల్‌లో, శ్రీ సత్యనారాయణరాజు, మంత్రి సంజీవయ్య వెంటరాగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ధేబర్ గారు [illegible] బయల్దేరి వెళ్లారు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు కాంగ్రెసు అధ్యక్షునికి ఘనంగా వీడ్కోలిచ్చారు.

—మా. వి.





— మా ఏజంట్లు —
నెల్లూరుజిల్లా హోల్‌సేల్ కో-ఆపరేటివ్ స్టోర్సు
వారి అనుబంధ సంస్థలు

దశరాకు మా ఖాతాదారులందరకు
మా శుభకాంక్షలు
* * * * * *
అత్యుత్తమమైన, అద్భుతమైన, అందమైన
విరికొరితెచ్చిన నవీనవస్త్రములు.
**** సరసమైన ధరలకు విక్రయించబడును ****
శ్రీ వెంకటేశ్వర హాల్
చిన్నబజారు : : నెల్లూరు

వ్యవసాయ యంత్రాల విషయంలో
* * * *
మా సలహా
మీ అందుబాటులో వున్నది
★ లలితా ఏజెన్సీ
నెల్లూరు

దశరా అభినందనములు
పండుగకు కావలసిన క్రొత్త క్రొత్త
రకములు వచ్చియున్నవి
**** బొంబే హాల్ ****
బట్టల వ్యాపారులు
ప్రొ॥ యస్. ఫరీద్ - చిన్నబజారు - నెల్లూరు


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press 170, Thipparajuvari St. Nellore.